వికలాంగులను సంక్షేమానికి దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

విశ్వంభర, హైదరాబాద్ : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 11 ఏండ్ల బీజేపీ పాలన.. వికలాంగులపై ప్రభావం అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఎన్పీఆర్డీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ 2014 ఎన్నికల కంటే ముందు వికలాంగుల సంక్షేమనికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన మోడీ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. 11ఏండ్లలో వికలాంగులలో పేదరికం, నిరుద్యోగం, ఆకలిచావులు పెరిగిపోయినాయని అన్నారు 2020 లో విధించిన లాక్ డౌన్ వికలాంగుల జీవితాలను తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. వికలాంగుల కోసమే ఉన్నామని గొప్పలు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం 11ఏండ్లలో వికలాంగులకుఏమి చేసిందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉన్న వికలాంగులలో సగం మందికి కూడా యూడీఐడీ కార్డ్స్ రాలేదని అన్నారు. పోరాటాలతో సాధించిన 2016 RPWD చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. వికలాంగుల కోసం స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులు న్యాయభద్ధమైన వివక్షత ఎదురుకోవచ్చని చట్టంలో పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వికలాంగుల కోసం అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధుల కోత పెడుతున్నారని అన్నారు. సుగమ్య భరత్ అభియాన్ పథకం మోడీ ప్రచారం కోసమే తప్ప వికలాంగుల కోసం కాదని అన్నారు. అమృత భరత్ రైల్వే స్టేషన్లో ఎందుకు అవరోధ రహిత వాతావరణం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 2020 నూతన విద్యా పథకం వికలాంగులను చదువులకు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వికలాంగులలో 65 శాతం మందికి ఉపాధి లేదని అన్నారు 2012 నుండి ఇందిరా గాంధీ నేషనల్ వికలాంగుల పెన్షన్ 300 రూపాయలే ఇస్తున్నారని ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఇందిరా గాంధీ నేషనల్ వికలాంగుల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు జాబ్ కార్డ్స్ ఇవ్వకుండా ప్రభుత్వం చూస్తుందని అన్నారు 2016 RPWD చట్టం, నేషనల్ ట్రస్ట్, లకు చైర్మన్లను ఎందుకు నియమించడం లేదని అన్నారు. రెహబిలిటేషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా చట్టానికి చైర్మన్ నియమించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు దేశవ్యాప్తంగా ఉన్న 9 నేషనల్ ఇన్స్టిట్యూట్ లను విలీనం చేయాలనే ఆలోచనను విరామించుకోవాలని డిమాండ్ చేశారు. జైల్లాలో వికలాంగులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగానే స్టాన్ స్వామి, సాయిబాబా చనిపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు చేస్తున్న మోసలపై దేశ వ్యాప్త ఉద్యమం చెస్తామని హేచ్చరించారు. ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. పెన్షన్ పెంచకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2016 RPWD చట్టం ప్రకారం జిల్లా, రాష్ట్ర స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ జె రాజు, యశోద, కాషాప్ప, గంగాధర్, ఉపేందర్, లింగన్న, స్వామి, అరిఫా, రాష్ట్ర కమిటీ సభ్యులు పి చందు, భుజంగారెడ్డి, రాములు, నర్సిములు, కుర్మయ్య, చంద్రమోహన్, ప్రకాష్, శశికల, రాధమ్మ, మేరీ, దుర్గ, పద్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలి

విశ్వంభర, సూర్యాపేట: ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 25వ వార్డులో మున్సిపాలిటీ నిర్వహించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా వారు మాట్లాడారు. ప్రజలందరూ తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. వీధుల్లో సంచరించే పెంపుడు కుక్కలకు బెల్ట్లు వేసి, టీకాలు వేయించాల్సిన బాధ్యత యజమానులపై ఉందని తెలిపారు. మున్సిపాల్టీ సరఫరా చేస్తున్న మంచినీటి నమూనాలను టెస్టింగ్ చేయించినట్లు వివరించారు. నిరుపేద మహిళలకు స్వయం సహాయక సంఘాలపై అవగాహన కల్పించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నట్టు చెప్పారు. అలాగే చిరు వ్యాపారులు, దుకాణదారులకు స్ట్రీట్ వెండర్ సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నట్టు వెల్లడించారు. వ్యాపార సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ వసూలు చర్యలు కొనసాగిస్తున్నట్టు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసిస్తున్న వారు ఖాళీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, వార్డ్ ఆఫీసర్ భరత్, ఆర్పి లు నూకల విజయ, వెలుగు వాణి, నాగరాణి వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల నాగరాజు, గుంటి సైదులు, యాట వెంకన్న, మామిడి సుధీర్, నూకల మనోజ్, పంగ సాయి, రాము పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

విశ్వంభర, హనుమకొండ : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని ఎంబీఏ విభాగం ప్రాంగణంలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఈవి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాలేశ్వరం అవినీతి రాబోయే అసెంబ్లీలో బయట పెడతా

విశ్వంభర, కోరుట్ల : కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్ లో శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి, విజయ్, ఆజాద్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుల్లమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

విశ్వంభర, ఇనుగుర్తి : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్, దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో స్వర్గీయ నమిలికండ్ల పుల్లమ్మ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గుంజపొడుగు మహాలక్ష్మీ మాతృమూర్తి పుల్లమ్మ ఈనెల 17వతేదీ మృతి చెందారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, కేసముద్రం సింగిల్ విండో చైర్మన్ వెంకన్న గౌడ్ తదితరులతో కలిసి పుల్లమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. స్వర్గీయ పుల్లమ్మ కూతుళ్లు మహాలక్ష్మీ, అనసూర్య, ఉపేంద్ర, మనమళ్లు గుంజపొడుగు రాజశేఖర్, రమేష్ తదితర కుటుంబ సభ్యులను ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు రాంచంద్రారెడ్డి తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట నాయకులు పింగళి శ్రీనివాస్, గుజ్జునూరి బాబూరావు, గండు నాగన్న, బేతమళ్ల చంద్రయ్య, గడ్డం వెంకన్న, గాడుదుల రాజన్న తదితరులు ఉన్నారు.

సూర్యాపేట ఇండియన్ మెడికల్ ట్రస్ట్ చైర్మన్‌గా డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఎన్నిక

విశ్వంభర, సూర్యాపేట: పేదల డాక్టర్ గా పిలువబడుతున్న డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ సూర్యాపేట ఇండియన్ మెడికల్ ట్రస్ట్ చైర్మన్ గా శనివారం ఎన్నికయ్యారు. డాక్టర్. ఊర రామమూర్తి యాదవ్ గత 30 ఏండ్లు గా సూర్యాపేట లో హాస్పిటల్ నేల కల్పి ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించి మన్నలు పొందుతున్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహస్వామి గిరి దుర్గం అభివృద్ధి కమిటీ చైర్మెన్ గా సేవలు అందించడం తో పాటు మరొక శ్రీ కృష్ణ ట్రస్ట్ నేల కల్పి ప్రతి సంవత్సరం సుమారు 1500 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందిస్తున్నారు. వీరి నియామకం పట్ల పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆంధ్ర 27 బీసీ కులాలను తెలంగాణ బీసీ జాబితాలో చేర్చవద్దు

విశ్వంభర, హైదరాబాద్ : ఆంధ్ర 27 బీసీ కులాలను తెలంగాణ బీసీ జాబితాలో చేర్చవద్దు అని పలువురు వక్తలు తెలిపారు. శనివారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ A కులాల మేధోమదన సభ జరిగింది. ఈ సభకు బీసీఏ కులాల అడ్వకేట్స్ ఎం సుదర్శన్, శంకర్, శాంతప్ప, ఎం భూపతి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ ఏ జాబితాలో ఉన్న కులాల కు కార్పొరేషన్స్, ఫెడరేషన్ ల నిధులు కేటాయించాలని, ప్రజాస్వామ్య యుతంగా ఫెడరేషన్ లకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రాంతం నుంచి 27 బీసీ కులాలను తెలంగాణ బీసీ కులాలలో కలపాలని కుట్ర జరుగుతుంది దీని ద్వారా మనము ఏ ఆశయాలతో అయితే తెలంగాణ సాధించుకున్నాము నీళ్ళు నిధులు నియామకాలకై పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు చెందిన 27 కులాలను తెచ్చి బీసీ కులాలలో కలిపితే మనం తెలంగాణ సాధించుకున్న దానికి అర్థం లేకుండా పోతుంది అన్నారు. ఈ సమస్యపై బీసీ కమిషన్ ను కలిసి విన్నవించడం జరిగింది బీసీ కమిషన్ కూడా మాకు సానుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాయి పోరాటానికి వ్యతిరేకంగా చేస్తే సుప్రీంకోర్టు కైనా వెళ్లి ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ చెందిన 27 కులాలను తెలంగాణ బీసీ కులాలలో కలపకుండా చూస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఏ బి సి డి లుగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, విశ్వేశ్వర్, గడప శ్రీహరి, భాగయ్య, నరహరి, రాజ్యలక్ష్మి, శైలజ, మండల సాంబయ్య, చిత్రాంజన్, ఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ మండలంలోని గ్రామ అనుబంధ కమిటీల ఎంపిక ఏకగ్రీవం

విశ్వంభర, నల్లమడ : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు పుట్టపర్తి ఇంచార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకుతెలుగుదేశం పార్టీ నల్లమాడ మండల నూతన అనుబంధ కమిటీలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నామని మండల కన్వీనర్ మైలే శంకర తెలిపారు. మండల కేంద్రంలోని టీడీపీ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్లో మంజూరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కన్వీనర్ మాట్లాడుతూ ఇటీవలే గ్రామ కమిటీలను పూర్తిచేసుకోవడం జరిగింది. కమిటీల ద్వారా ఎన్నికోబడిన నాయకులు జూలై రెండు నుండి డోర్ టు డోర్ ప్రోగ్రామ్ లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తారు. ఈ సందర్భంగా నాయకులు జోనల్ ఇంచార్జ్ నరసింహులు మాట్లాడుతూ గ్రామ అనుబంధ కమిటీల ద్వారా ఎన్నుకోబడిన వారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేయాలని పార్టీ గౌరవాన్ని వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకొనే విధంగా కృషి చేయాలని కోరారు.

మహా న్యూస్ చానల్ కార్యాలయంపై దాడిని ఖండించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

విశ్వంభర, పుట్టపర్తి : హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు మీడియాకు ప్రత్యేక స్థానం ఉందని ఏదైనా వ్యతిరేక వార్తలు మీడియాలో వచ్చే కథనాలపై అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత వ్యక్తులు మీడియా ద్వారా ఖండించాలన్నారు. లేదా న్యాయస్థానం ద్వారా చట్ట ప్రకారం లీగల్ గా ప్రొసీడ్ కావచ్చని ఇలా దాడులకు పాల్పడడం సమంజసం కాదని తెలిపారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అందుకు కారకులైన వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియా ద్వారా కోరారు.

ముజీబ్ ను సన్మానించిన టీఎన్జీవోస్ నేత

విశ్వంభర, బషీర్ బాగ్ : టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ ప్రెసిడెంట్ మరం జగదేశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం హుస్సేని ముజీబ్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్ఎన్ డిపార్ట్మెంట్ తెలంగాణ స్టేట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కె. ఆర్. రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. భాస్కర్, ట్రెజరర్ పవన్, ఈసీ పదరావు రావు, కార్యవర్గం ఉద్యోగులకు పదోన్నతుల కోసం కృషిచేసిన ముజీబ్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. చార్మినార్ జోన్ లో (9) సీనియర్ అసిస్టెంట్ పదోన్నతులను కల్పించారని పేర్కొన్నారు. ప్రమోషన్ ప్రతిపాదనలను హైదరాబాద్ డీఈవో రోహిణి కార్యాలయం నుంచి ఆర్జెడిఎస్సీ క పంపారు. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి , సూపర్ండెంట్ జి. రాజ్కుమార్ పదోన్నతుల కొరకు లు కృషి చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆర్జెడీఎస్ఈ విజయలక్ష్మి విజయ్, అసిస్టెంట్ డైరెక్టర్ శాస్త్రి, సూపర్ండెంట్ శేషికాంతరెడ్డి, శ శ్రీనివాస్, అశ్విని లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, ఫిరోజ్ అహ్మద్, సుదర్శన్, శ్రీనివాస్ బాబు, అరుణ జ్యోతి, రెహమాన్ రమాకాంత్, మధు, గిరీష్, పరమేష్, దామోదర్, మధు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే

ఉద్యమం తీవ్రతరం చేస్తాం

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమ కారులకు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చినహామీలను వెంటనే నెరవేర్చలని లేకుంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ఘోరావ్ చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేస్తామని తెలంగాణ ఉద్యమకారులు హెచ్చరించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో మోహన్ బైరాగి, చందన్న ప్రసాద్ కుమారస్వామి అధ్యక్షతన పన్నెండు ఏళ్ల తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ ఉద్యమకారుల పరిస్థితి పై తెలంగాణ ఉద్యమ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో సమాలోచన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో 1969 తెలంగాణ ఉద్యమకారులు గొల్లపల్లి దయానంద్, బాలకిషన్ రావు, రాందాస్, రంగారెడ్డి, అన్వర్ పటేల్, ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ.. వివిధ సమూహాలుగా ఉన్న ఉద్యమకారుల సంఘాలు ఏక తాటి పైకి వచ్చి ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేసేలా పోరాటలను రూపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమావేశం నిర్వహించిన తెలంగాణ ఉద్యమసంఘాల సమన్వయ వేదిక కు అభినందనలు తెలిపారు. ఈ సభలో ప్రఫుల్ రాంరెడ్డి, సుల్తాన్ యాదగిరి, తుల్జా రెడ్డి , లావణ్య, పెద్ద యాదగిరి, సోమా రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంకై ఉద్యమిద్దాం

బైరాపూర్ రవీందర్ గౌడ్

విశ్వం భ ర, నిజామాబాద్ : ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర నాయకులు జవారే రాహుల్ & జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి వారం రోజులు కావస్తున్న తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే ఇవ్వవలసిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బట్టలు పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోయారన్నారు. మరియు పాఠశాలల్లో కళాశాలలో మరుగుదొడ్లు టాయిలెట్లు, మంచినీటి వసతి, ఫ్యాన్లు, ట్యూబ్ లు, ఫర్నిచర్ సదుపాయాలు కల్పించలేకపోయారు అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యా ప్రారంభిస్తున్నాం అని ప్రకటించిన ముఖ్యమంత్రి మాటలు కేవలం నీటి మీది రాతలు గానే మిగిలాయి తప్ప ఆచరణకు నోచుకోలేకపోతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి మెరుగైన విద్యను అందించవలసిన పాలకులు ప్రభుత్వ విద్యను నీరుగార్చుతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగార్చుతూ, మరోపక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నారు అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారమయం చేసి, వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకుండా వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లెక్చరర్లు లేకపోయినా కనీసం వారి విద్యా అర్హతలు కూడా విద్యాధికారులు తెలుసుకోకుండా ప్రైవేట్ విద్యా వ్యాపారానికి రెడ్ కార్పేట్ వేసి సహకరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్య అంగడి సరుకుగా మారిందన్నారు. సేవా దృక్పథంతో ఉండవలసిన విద్య నేడు వ్యాపార దృక్పథంతో కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో ఇష్టారాజ్యంగా టై, బెల్టు, షూస్, డ్రెస్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అనీ, అడ్మిషన్ ఫీజులని, డొనేషన్స్ ఫీజులు అనీ, ట్యూషన్ ఫీజులని, బస్ ఫీజులు అనీ, స్లిప్ టెస్ట్ ఫీజులు అని, టెస్టులకు పేపర్ ఖర్చులు అని, కర్క్యూలం ఫీజలు అనీ, ఆటవస్తువులకని, ఫుడ్ ఫీజ్ అని, బెడ్ ఫీజ్ అని ఇలా ఒకటేమిటి ఎన్నో రకాల ఫీజుల పేర్లు చెప్పి పిల్లల తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తూ ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారన్నారు. పిల్లల ఫీజులు చెల్లించుకోవడం కోసం భూములు, ఆస్తులు అమ్ముకొని, ఫైనాన్సుల్లో అప్పులు తీసుకొని చెల్లిస్తున్నారన్నారు. ఈ విధంగా పిల్లల తల్లిదండ్రులను అప్పులపాలు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు. ఇవన్నీ తెలిసిన విద్యాధికారులు, ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉంది అన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ రంగంలో కార్పొరేట్ రంగంలో విద్యను సెక్షన్ల వారిగా, స్పార్క్ బ్యాచిలని, స్పెషల్ బ్యాచిలని ఇలా విభజించి బోధన చేస్తున్నారు. ఇప్పటికే విద్య మొత్తం పేద, మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. కాబట్టి అందరికీ విద్య అందాలంటే పోరాటం ఒకటే మార్గమని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రమేష్, విప్లవ కుమార్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి కి ఆహ్వానం

విశ్వంభర, హైదరాబాద్ ; గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జులై 13న హైదరాబాద్ గాంధీభవన్ లోని ప్రకాశం హాల్లో నిర్వహిస్తున్న గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు, మహాత్మా చరక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి లకు ఆహ్వాన పత్రిక గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి, సెక్రటరీ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులులతో కలిసి ఆహ్వానించడం జరిగింది. వీరి వెంట తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, రైతు కమిషన్ మెంబర్ కె. వి.ఎన్. రెడ్డి, భూమి సునీల్ పాల్గొన్నారు. గాంధీజీ సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను విద్యార్థి దశ నుండే రానున్న తరాలకు అందించాలని, వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు, గాంధీ సంస్థలు గత కొన్ని సంవత్సరాలుగా విస్తృతస్థాయిలో గాంధీ తత్వంలో ప్రబోధించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనీ, ఈ కార్యక్రమంలో సుస్థిర విద్య, వైద్యం ,వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, పర్యావరణం, సహజ ఇంధన వనరులు , మత్తు పదార్థాల నిషేధం పై ప్రదర్శనలు మరియు ప్రముఖులచే సందేశాలు ఉంటాయని యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

"ఆపరేషన్ సింధు" ద్వార